వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 19 నవంబర్ 2022

విజ్ఞాన బాండాగారాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రసంగిస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ ఉషారాణి

పులివెందుల, నవంబరు 18, ప్రభాతవార్త :

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు. పులివెందులలోని రమణప్ప సత్రం పాత పాఠశాలలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వెళ్లి అక్కడ ఉన్న పుస్తకాలను, పత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. డిజిటల్ లైబ్రరీలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, వేముల మండల పరిశీలకులు రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ప్రజాప్రతినిధులు, తదితరుల పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు సంబేపల్లె హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

సంబేపల్లె.నవంబర్ 18 ప్రభాతవార్త

మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షను సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ పరీక్షలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సంబేపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయి కీర్తన, వర్షిని, గాయత్రి మొదటి స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. పెద్ద జంగంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెడ్డి లక్ష్మీ, స్పందన, శిల్పలు ద్వితియ స్థానం సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, రామకృష్ణ చేతులు మీదుగా మొమెంటోలు, సర్టిఫికేట్‌లె, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు పూజారి రామయ్య, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగశేషారెడ్డి, భాస్కరయ్య, పోసేశ్వరరావ్ పాల్గొన్నారు.

వరద ఉధృతిని తెలియజేస్తున్న జాతీయ రహదారిపై హైలెవల్ వంతెన సమీపంలోనే ప్రవహిస్తున్న నీరు, వరద బీభత్సం దృశ్యం

రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త

నరసింహ అయిపోయింది... ఒక్క ఇల్లు ఉండదు... ఒక్క పశువు బతకదు... ఆవులన్ని ఏమైపోతాయో... డ్యామ్‌పై పడుతోంది చూడు అల... పడె... పడే... లైట్లు ఊగుతున్నాయి చూడు... అంతా అయిపోయింది. ఇంకేం డ్యామ్... డ్యామ్‌పై కూడా నీళ్లు పొర్లి పోతున్నాయి... అన్నట్టుగానే ఈ సంభాషణ మాట్లాడుతుంది ఎవరో కాదు... అక్కడ ప్రత్యక్షంగా చూస్తున్న సమీప గ్రామానికి చెందిన యువకులు. అన్నట్టుగానే 2022 నవంబరు 19 కార్తీక పౌర్ణమి చెయ్యేరు నదీ పరివాహక గ్రామాల ప్రజలకు కాళరాత్రిగా మారింది. జలవిలయం ఊళ్లకు ఊళ్లను మింగింది. 40 మందిని పొట్టన పెట్టుకొంది. ప్రత్యక్షంగా జలవిలయాన్ని చూసిన వారు 'వార్త'కు కొట్టుకుపోతున్న ఎర్త్‌డ్యామ్ ఫొటోలను షేర్ చేశారు. ఊరు వల్ల కాడైంది. వరద విధ్వంసం సృష్టించింది. పులపత్తూరు, మందపల్లె, రామచంద్రాపురం, తొగురుపేట గ్రామాలు వరద రాకాసి కాటుకు బలైపోయాయి. కోనసీమను తలపించే చెయ్యేరు పరివాహక గ్రామాల నేటికి కూడ ఇసుక మేటలతో ఎడారిని తలపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్నాయి. ఇసుక మేటలు పూర్తిగా తొలగించేందుకు జగన్ సర్కార్‌కు యేడాది కూడ సరిపోలేదు. విద్యుత్తు సంఘరా పునరుద్ధరణ పనులు పొలాలకు పూర్తి కాలేదు. నెల రోజుల క్రితం ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీరు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే కఠినచర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. నెల దాటుతున్నా పనులు పూర్తి కాలేదు. సాక్షాత్తు సిఎం సొంత జిల్లాలోనే అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్న వరద బీభత్సం పనులు వెక్కిరిస్తున్నాయి. వరద బీభత్సవంతో ఊరంతా ఒక్కటైంది. ఇసుకమేటలతో అన్ని పొలాలు ఎడారిగా కనిపిస్తున్నాయి. ఎవరి పొలం ఎక్కడుందో తెలియని పరిస్థితి. ఇంకా సర్వే పూర్తి కాలేదు. రైతుల కష్టాలు తీంలేదు. ఇక కట్టుబట్టలతో వరద విలయానికి మిద్దెలు ఎక్కిన ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని 48 గంటల పాటలు నరకం చూశారు. ఉన్న ఇళ్లు కొట్టుకుపోయాయి. ఆస్తి అంతా వరదనీటిపాలైంది. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఆదుకొనే దిక్కులేదు. వరదల్లో

ఎర్త్‌డ్యామ్‌పై వరదనీరు రకాముందు చిత్రం, జాతీయ రహదారిలో వరదనీటిలో మునిగిపోయిన ఆర్‌టిసి బస్సు

మరణించినవారికి ప్రభుత్వం 5 లక్షల చొప్పున పరిహారం అందించి చేతులు దులుపుకొంది. ఇల్లు.. వాకిలి... భూములు కోల్పోయిన వారి పరిస్థితి వర్ణాతీతం. ఆ కుటుంబాలు కోలుకోవాలంటే ఎంతకాలం పడుతోంది. ప్రభుత్వం అనుకొంటే చేయూతనివ్వలేదా? యేడాది కావస్తున్నా ఒక్క ఇల్లు వరద బాధితులకు కట్టించలేదంటే ప్రభుత్వాన్ని ఏమనాలి? సిగ్గుతో తల వంచుకొనే పరిస్థితి ఇంత దారుణం ఎక్కడైనా ఉంటుందా? అసలే పల్లెలు. పట్టణమైతే అద్దెకు ఇళ్లు దొరుకుతాయి. పల్లెల్లో ఎక్కడుండాలి? ఎక్కడ దాచుకోవాలి? ఎండా వానకు యేడాది పాటు 500 మంది పైబడి నరక ం చూశారు. ఆర్థికంగా ఉన్నవారు ఊరు వదిలారు. ఊరిని వదల్లేని వారి పరిస్థితి మాత్రం దయనీయం. ఈ కష్టాలు శత్రువులకు కూడ రాకూడదని వరద బాధితులు వాపోతున్నారు. ఎప్పుడు తాము కోలుకోవాలి? ఎప్పుడు తమ కుటుంబాలు ఆర్థికంగా గట్టెక్కుతాయి? ప్రభుత్వం తలచుకొంటే సరస్వం కోల్పోయిన అన్ని కుటుంబాలను ఆయా శాఖలవారిగా సర్వే చేసి ఆదుకోవడం కష్టమా? అంటున్నారు. ఆ దిశగా జగన్ సర్కార్ ఆలోచించాలి. దివిసీమ ఉప్పెనలా అన్నమయ్య ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయింది. ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఇంకా అడుగు పడలేదు. ఇటవలే ప్రభుత్వం పునర్నిర్మాణ పనులకు ఆమోదం తెలిపింది. ఏది ఏమైనా ప్రకృతి ప్రకోపానికి ఆ ఊళ్లల్లో స్మశానం వైరాగ్యం నెలకొంది. ఆపన్నహస్తం అందించే బాధ్యత పాలకులది. పాలకులు ఆలోచించండి... వరద బాధితులకు రెండు నెలల్లో అన్నీ సమకూరుస్తామని సాక్షాత్తు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే చెప్పారు. యేడాది పూర్తయ్యింది. పాలకులు అత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని బాధితులు గుర్తు చేస్తున్నారు. అన్నీ చేశామంటున్న ప్రజాప్రతినిధులు ఏమి చేశారో వారికి తెలియదా? అలాంటప్పుడు అలా ఎలా మాట్లాడుతారు? ప్రభుత్వం అన్నీ చేస్తే ప్రజలు ఎందుకు ఏమి చేయలేదని చెబుతారు? అదే మనకు జరిగితే మన పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి? మాట తప్పం మడమ తిప్పం అనే మాటలను నిజం చేయండి... మానవతా దృక్పథంతో చెయ్యేరు వరద బాధితులను అన్నివిధాల ఆదుకొనేందుకు మార్గం ఆలోచించండి... అప్పుడే వారు కాలరాత్రిని మరచిపోతారు. గత స్మృతులను మంచి జరిగిందనే భావనతో మరచిపోతారు. ఇక చేయాల్సింది ప్రభుత్వమే. చేయూతనివ్వాల్సింది అధికార యంత్రాంగమే. అన్నింటికి నిధులే ప్రధాన సమస్య. ఇసుక మేటలను తొలగించేందుకు యేడాది పూర్తవుతున్నా ఇంకా పనులు పూర్తి కాలేదంటే వ్యవస్థలో ఎంత ఉదాసీనత ఉందో అర్థం చేసుకోవాలి. రైతులకు చేయూతనివ్వాలి. అప్పుడే పాలకపక్షం పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడుతోంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమయిన చర్యలు తీసుకోండి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.నవంబర్ 18 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌లు, రవాణా శాఖ పటిష్టమయిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రతా కమిటీతో రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను వివిధ శాఖాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా కమిటీలోని ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల బ్లాక్‌స్పాట్ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్‌లు, కల్వర్టులు, స్టడ్స్, అండర్‌పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్‌లు సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు సహాయం చేసిన వ్యక్తులకు గుడ్ సమార్టిన్ పథకం కింద 5వేల రూపాయలు నగదు పురస్కారం అందిస్తారని దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా రవాణా శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో సెప్టంబర్ నెలలో 73 ప్రమాదాలు 29 మంది మరణాలు, 67 మందికి గాయాలయ్యాయని అక్టోబర్‌లో 52 ప్రమాదాలు, 23 మరణాలు, 56 మందికి గాయాలయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రవాణాధికారి సీతారామిరెడ్డి, అదనపు ఎస్పీ రాజకమల్, ఆర్‌డివో రంగస్వామి, ఆర్‌టిసి, ఆర్‌అండ్‌బి జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్, వైద్యారోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు ముస్తాభవుతున్న మైదానం

సభాఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న అధికారులు

టిప్పుసుల్తాన్ మైదానాన్ని చదును చేస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మదనపల్లెకు ఈనెల 25న శుక్రవారం విచ్చేయనున్న సందర్భంగా స్థభా స్థలంలో ఏర్పాట్లను అధికారు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మదనపల్లెలోని కదిరి జాతీయ రహదాఇ పక్క ఉన్న టిప్పు సుల్తాన్ మైదానంలో సిఎం సభకు ఏర్పాట్లుకు గానూ జేసిబిలతో చదును చేయిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆధ్వర్యంలో ఆర్డీఓ మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళలు సభాస్థలి ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. దీంతోపాటు చిప్పిలి మైదానం, బిటి కళాశాల మైదానాన్ని శుభ్రం చేయిస్తున్నారు. సిఎం ఈ సభలో పాల్గొని నాలుగో విడత విద్యాదీవెన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కలెక్టర్, జేసి తమీమ్ అన్సారి, జిల్లా ఎస్పి, డిఎస్ఇలు పర్యవేక్షించడం జరిగిందన్నారు.

పేదల అభ్యున్నతికి అహర్నిషలు శ్రమిస్తున్న సిఎం

-ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి.నవంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేస్తున్నారని రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కాటిమాయకుంట, వరిగ, పాపిరెడ్డిగారిపల్లె, శెట్టివాండ్లపల్లెలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరాదీస్తూ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడన్నర సంవత్సరాలలో ఎన్నికల హామీలు అమలు చేయడం జరిగిందన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందిస్తున్నారన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం భూమి పూజలో ఎమ్మెల్యే:

ఒరిగ పాపిరెడ్డిగారిపల్లె లో శుక్రవారం అంగన్‌వాడీ భవనం నిర్మాణం భూమి పూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పూల సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో పేదలందరికి సంక్షేమ పథకాలు

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, నవంబర్ 18 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద బడుగు బాలహీన వర్గాల ప్రజలకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మనసున్న ముఖ్యమంత్రికి సహకారం అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని 13 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎం. రామ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో అరవింద నగర్ సచివాలయం-1 పరిధిలోని అరవింద నగర్, నిరంజన్ నగర్, ప్రభుత్వ పాఠశాల వీధిలలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. 61వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామలక్ష్మణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, వైకాపా నాయకులు మసీమా బాబు, అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ నీటి సరఫరా లక్ష్యాన్ని అధిగమించాలి

ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్

కడప, నవంబర్ 18 ప్రభాతవార్త :

జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా.. గ్రామీణ నీటి సరఫరా లక్ష్యాన్ని అధిగమించి ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ విజయ్ రామరాజు ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని విసి హాలులో జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న శుద్ధ తాగునీటి సరఫరా పనుల పురోగతిపై.. అసిస్టెంట్ కలెక్టర్ రాజీవ్ మీనాతో కలిసి ఆయా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజనీరింగ్ అధికారులతో.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అన్ని గ్రామపంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ ను, ఎఫ్.టి.కె. పనితీరు, నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల పి.డబ్ల్యు.ఎస్, ఎంపీడబ్ల్యూఎస్, డిపి స్కీములు, సీపీడబ్ల్యూఎస్ స్కీముల నిర్వహణను పటిష్టం చేయాలన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ.. మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి కుళాయి వరకూ.. ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పథకం అమలు నిర్వహణలో.. ఇంప్లిమెంటేషన్ సపోర్టింగ్ ఏజెన్సీ (ఐ.ఎస్.ఏ.) ల సహకారంతో.. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ.. జిల్లాలోని అన్ని గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అందుకోసం అన్ని సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో.. ఆర్.డబ్ల్యు.యస్. ఎస్.ఈ. వీరన్న, ఈఈలు, డిఈలతో పాటు.. అన్ని మండల ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఆలసత్వం.. అగ్రహారంకు శాపం

ఆర్డీవో ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన కార్మిక నాయకులు

వార్త IIవ పేజీలో

గ్రామస్తుల బాధలను ఆర్డీవోకు వివరిస్తున్న నవీన్

కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

-విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకున్న ఎమ్మెల్యే - -ఇదే పరిస్థితి కొనసాగితే కఠినమైన చర్యలు తప్పవు

-పరిశుభ్రతపై ఆరాతీసిన మేడా మల్లిఖార్జునరెడ్డి

వీరబల్లి.నవంబర్ 18 ప్రభాతవార్త

వీరబల్లి కస్తూరిబా గాంధి బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి సందర్శించి పరిశీలించారు. గురువారం జరిగిన ఫుడ్ పాయిజన్‌తో 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికవాడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈయనతో పాటు స్థానిక వైసిపి నాయకులు ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ సభ్యులు శివరామయ్య, యువనాయకులు వీరనాగిరెడ్డి, విఆర్ విద్యాసంస్థల యజమాని వెంకట్రామిరెడ్డి, ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థులను పరామర్శించారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. వంటను, కూరగాయలను ఆయన పరిశీలించారు. పరిశుభ్రతపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన పై ఆరాతీసి విద్యార్థినిల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది సమావేశము ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. తిరిగి ఇలా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మెనూ ప్రకారం బోజనాలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమలో డిప్యూటి డిఇవో శైలజ, డిసిడివో, ఎంఇవో గిరివరదయ్య, రూరల్ సిఐ లింగప్ప, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన పేదల ఇళ్ల నిర్మాణ పనులు


స్థలాన్ని పరిశీలిస్తున్న శైలజానాథ్, తులసిరెడ్డి, తదితరులు.

వేంపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త :

వైకాపా పాలనలో పేదల ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే శైలజానాథ్, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డిలు ధ్వజమెత్తారు. శుక్రవారం ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లెలో నిర్మాణంలో ఉన్న జగనన్న ఇళ్ల కాలనీలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ.. ఈ మూడు మానవుని కనీస అవసరాలని పేర్కొన్నారు. ఇళ్లు కట్టి చూడు.. పెళ్లిచేసి చూడు అన్నారు పెద్దలు. దీన్ని బట్టి చూస్తే పేదవాడికి సొంత ఇళ్లు కట్టుకోవడం ఎంతో కష్టమో అర్థమవుతోందన్నారు. ఈ వాస్తవాలను గుర్తించి మాజీ ప్రధాని, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ఇందిరాగాంధీ 1975లోనే 20సూత్రాల కార్యక్రమాన్ని ప్రారంభించి అందులో పేదలందరికీ ఇళ్లు అన్న అంశాన్ని ప్రధాన సూత్రంగా చేర్చిందన్నారు. అప్పటి నుండి కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారన్నారు. 2004-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు 60లక్షల ఇళ్లు పేదలకు కట్టించాయన్నారు. ఒక్కొక్క ఇళ్లు మూడు నుండి ఐదు సెంట్ల స్థలంలో కట్టించారన్నారు. ఐదేళ్లలో 25లక్షల ఇళ్లు కట్టిస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్భాటంగా ప్రకటించిన్నారు. మూడున్నరేళ్లు గడిచినా 80వేల ఇళ్లు కూడా కట్టించలేదన్నారు. పులివెందుల నియోజకవర్గంలోనే ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందని వారు విమర్శించారు.

ప్రసన్నాంజనేయ నీ భూములకు దిక్కెవరు?

20 ఎకరాలకు పైగా ఆక్రమణ - కోర్టులో ఉన్నా నిర్మాణాలు - మాన్యం భూముల ఆక్రమణపై అనుమానాలు

బడా బాబుల చేతుల్లో దేవుని భూములు - పట్టించుకోని అధికారులు - ఇంత వరకూ నోటీసులివ్వని దేవాదాయ శాఖ అధికారులు

బద్వేలు, నవంబరు 18 ప్రభాతవార్త :

ప్రభుత్వ భూములే కాకుండా దేవుని భూములు కూడా వదలకుండా బద్వేలులో ఆక్రమణలు జరుగుతున్నాయి. అందరికీ వరాలిచ్చే దేవుళ్ళు... వారి భూములకే దిక్కెవరు అన్నట్లుగా మారింది పరిస్థితి. పట్టణంలోని ఆంజనేయ నగర్‌లో ఉండే ప్రసన్న ఆంజనేయ స్వామి భూములు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. అప్పట్లో దేవాలయాలకు భక్తితో ఎంతో మంది భూములు విరాళంగా ఇచ్చి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాల అభివృద్ధికి పాటుపడేందుకు దాతలు ఇచ్చిన భూములు కూడా ఈ రోజు కనపడకుండా పోతున్నాయి. ప్రసన్న ఆంజనేయ స్వామికి సంబంధించిన 20 ఎకరాలకు పైగా భూములన్నీ ఆక్రమించుకొని, దర్జాగా నిర్మాణాలు చేపట్టి మమ్మల్ని ఎవరూ ఆపలేరన్న గర్వంతో ముందుకు సాగుతున్నారు. దీని వెనుక బడా బాబుల హస్తం ఉండడం వలన మాన్యం భూములకు దిక్కు లేకుండా పోయింది. భక్తులు గుడికి వెళ్ళినపుడు దేవుని గుడిలో ఉండే హుండీలో డబ్బులు వేసి వస్తాం, డబ్బులు తీసుకుంటే వచ్చే పరిణామాలు అందరికీ తెలుసు కాబట్టి ఒకవేళ ఆ ప్రాంగణంలో ఎవరిదైనా డబ్బులు పోగొట్టుకొని మనకు దొరికినా ఆ డబ్బులు హుండీలో వేస్తాం. కానీ కోట్ల రూపాయలు విలువ చేసే దేవుని భూములు కాజేశారంటే ఇంతటి దయనీయ పరిస్థితి మరొకటి ఉండదు. ఈ రోజు వాటి విలువ కోట్లాది రూపాయలు ఉన్నప్పటికీ ఒక్క సెంటు భూమిని కూడా అధికారులు వెనక్కి తీసుకున్న పాపాన పోలేదు. అలా అని నిర్మాణాలు చేపడుతుంటే నోటీసులు ఏవైనా జారీ చ

ప్రసన్నాంజనేయ నీ భూములకు దిక్కెవరు?

(మొదటి పేజీ తరువాయి)

పాలకులు కూడా పట్టించుకోకపోవడం, దీనికి తోడు దేవాదాయ శాఖ వెనకడుగు వేయడం, రెవిన్యూ అధికారులు కూడా పూర్తిగా వదిలేయడంతో భూములన్నీ అన్యాక్రాంతమయ్యాయి. ప్రసన్న ఆంజనేయ స్వామి అందరికీ అభయం ఇస్తుంటే ఆ భూములు అన్యాక్రాంతం చేసి ఆయనకే శఠ గోపం పెట్టేలా తయారయ్యారు.

ఆంజనేయ స్వామి ఆలయ భూముల వివరాలు :

మదకలవారిపల్లె గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 846 లో 4 ఎకరాలు, సర్వే నెంబర్ 82/3 లో 3.80 ఎకరాలు, 903 లో 9.4 ఎకరాలు, 818/2 లో 1.68 ఎకరాలు, 819 లో 3 ఎకరాల 51 సెంట్లు, 812/2 లో 1 ఎకరా 64 సెంట్లు, 773 లో 1 ఎకర 50 సెంట్లు, 825/1 లో 52 సెంట్లు, 820 లో 30 సెంట్లు, 826 లో 0.10 ట్లు, 717/1 లో 15 సెంట్లు, 712/2 లో 9 సెంట్లు, 812/3 లో 3 సెంట్లులో ఆంజనేయ స్వామికి ఉన్న భూమి అంతా ఆక్రమించడమేగాక దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. ఆ రోజు ఆంజనేయ స్వామికి ఇచ్చిన భూముల నుండి వచ్చిన ఆదాయం ద్వారా ఆలయాన్ని పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టి భక్తులకు వరాలిచ్చే స్వామిని దర్శించుకునేందుకు భాగ్యాన్ని కల్పించాలనుకున్న భక్తుల కోరిక ఈ ఆక్రమణల ద్వారా పూర్తిగా తీర్చలేక పోయారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి దేవుని మాన్యాలు ఆక్రమణ కాకుండా దేవునికే దక్కేలా చూడాలని భక్తులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మండల స్థాయి చెకుముఖి టెస్టు

పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్తః

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి టెస్టు నిర్వహించడమైనది. పై పరీక్షకు మండలం లోని ప్రయివేటు పాఠశాలల నుంచి 6 మంది ప్రభుత్వ పాఠశాలల నుంచి 34 మంది మొత్తం 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల పీలేరు పాతబస్టాండులో గల ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ముగ్గురు ఎంపికైయ్యారు. ప్రయివేటు పాఠశాల వీఎస్ఎన్ సిద్దార్థ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికై్యారు. 40 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెడల్లు ఇవ్వడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం వి.జి.నటరాజన్, ఉపా ధ్యాయులు, జనవిజ్ఞానవేదిక మండల కన్వీనర్ మురళి

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఏఎంఓ

కేవి.పల్లె, నవంబరు 18 ప్రభాతవార్తః

స్థానిక ఆదర్శ పాఠశాలను అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీరామ పురుషోత్తం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధన చేయాలని ఏఎంఓ పురుషోత్తం అన్నారు. పాఠశాలలో రిజిస్టర్లను తనిఖీచేశారు. ఉపాధ్యాయుల పనితీరు, ప్రభుత్వ పథకాలఅమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను సమీక్ష చేశారు. 10 వ తరగతిలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి 100 శాతం ఫలితాలు సాధించాలని ట్రిపుల్ ఐటీలో ఎక్కువసీట్లు తెచ్చుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని తగినంతగా కషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డిబాషా, ఇన్‌చార్జి ప్రిన్సిపాల బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

రామాపురం.నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామపంచాయతీ సర్వే నంబర్ 28లో 2.96 ఎకరాలలో ప్రభుత్వ భూమిని భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా బృందంతో బీజేపి జిల్లా అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు రేపన శివ ప్రసాద్ ఇటీవల జరిపిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలు ఇచ్చిన పిర్యాదు మేరకు అధికార పార్టీ నాయకులు ఆగడాలు మితిమీరిపోతున్నాయని గ్రహించి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ అధికారులకు, కలెక్టర్‌కు పలుమార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందన్నారు. తహశీల్దార్ సత్యానందం తప్పుడు ఆరోపణలు చేయడం మొదలుపెట్టారన్నారు. తహశీల్దార్ తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించిన వారిలో బీజేపి స్టేట్ పొలిటికల్ ఫిడ్బ్యాక్ నంబర్ సాయిలోకేష్, బీజేపి రాష్ట్ర కోడూరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ సుబ్బారావ్, రాయచోటి పట్టణ అధ్యక్షులు నిర్మల్‌కుమార్, పట్టణ ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఆలసత్వం.. అగ్రహారంకు శాపం

ఆర్డీవో ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన నవీన్

రాజంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వం అలసత్వం, సంస్థ అధికారుల నిర్లక్ష్యం డైంజర్ జోన్ గ్రామమైన అగ్రహారం కు అఖండ శాపంగా మారింది. గత బుధవారం రాత్రి ఇళ్ళ కూలి పుల్లగంటి ఈశ్వర్ (4)బాలుడు మృతి చెందడంతో శుక్రవారం రాజంపేట ఆర్డివో కార్యాలయంలో గ్రామస్థులు పంచాయతి సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు పంచాయతిలోని ఇరు పార్టీలనాయకులు, కమ్యూనిస్ట్, కార్మిక నాయకులు ఆర్డివో తో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఓరుగంటి నవీన్ మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం తీసుకున్న అలసత్వ నిర్లక్ష్యానికి అగ్రహారం గ్రామం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల తొపాటు ప్రాణాలు కోల్పోయి ప్రమాదపు అంచున భయంతో బ్రతుకు తున్నారన్నారు. మైనింగు లీజు చట్టప్రకారం 300ల మీటర్ల నుంచి 500ల మీటర్ల పరిధిలో పనులు చేపట్టాలి. అలాంటి ఆదేశాలను తుంగలో తొక్కి ఎలాంటి ప్రజాబిప్రాయ సేకరణ లేకుండా సమావేశం జరిపినట్లు దొంగ సంతకాలు చేసుకొని కేవలం 30మీటర్లు దూరంలో గ్రామానికి సమీపంలో డోలోమైట్ మైన్‌కు అనుమతులు ఇవ్వడం ఎంత దారుణమో చూడండి అగ్రహారం గ్రామంను తొలగించి రెండు దశబ్దాలు పూర్తయినా ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. ఒక్కొక్కరికి నాలుగైదు ఉద్యోగాలు, నాలుగైదు పరిహారాలు, నాలుగైదు ఇళ్ళు ఇచ్చారన్నారు. అయితే అగ్రహారం గ్రామ ప్రజలకు సక్రమంగా పరిహారాలు గాని కనీసం ఇంటికో ఉద్యోగం ఇచ్చేన్యాయం కూడా జరగలేదన్నారు.20012లో పదేళ్ళ క్రితం గ్రామాన్ని తరిస్తామని చెప్పి ప్రమాదపు అంచున పెట్టి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. 2003లో రైల్వేకోడూరు మండలం అనంత రాజుపేట పంచాయతిలో సర్వే నంబర్ 109లో భూమిని కొనుగోలు చేసి పట్టాలిచ్చి రిజిస్టర్ చేయించి ఇస్తానన్న కార్పొరేషన్ ఇంత వరకు ఇవ్వలేదు అన్నారు. 1834 యాక్టు ప్రకారం వారి స్వలాభం కోసం యమర్జన్సీ కింద తరలించి తీవ్ర ఇబ్బందులు కు గురి చేస్తున్నారన్నారు. దీంతో ఆర్డివో కోదండరాం రెడ్డి స్పందించి రెండు నెలల వ్యవధిలో అగ్రహారం గ్రామాన్ని తరలించే ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వం ద్వారా, కార్పొరేషన్ ద్వారా రావాల్సిన పరిహారంలు అందేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. అయితే బాగుంది గాని గ్రామాన్ని తరలించే వరకు అటువైపు బ్లాస్టింగ్ పనులు మాత్రం నిలిపి వేస్తామని అదకారులు గ్రామ, పంచాయతీ నాయకులు కు హామీ ఇవ్వక పోవడం దారుణమనే చెప్పొచ్చు.

వరి పంటను దున్నేసిన అడివి పందులు

రామాపురం.నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని రాచపల్లె పంచాయతీలోని గంనేరు ప్రాజెక్ట్ సమీపంలో గల శివక్రిష్ణా రెడ్డి అనే రైతు పొలంలో వరి పంటను సాగు చేశారు. అందులో ఒక ఎకరా వరి పంటను పూర్తిగా అడవి పం దులు గురువారం రాత్రి పాడు చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విష యాన్ని రాయచోటి అడవి శాఖ రేంజర్ వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బం దికి తెలియజేసినట్లు ఆయన తెలిపారు. పరిహారం ఇచ్చి తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

ఆటలు ఉత్సాహాన్ని ఇస్తాయి

పెనగలూరు, నవంబరు 18 ప్రభాతవార్త

ఆటలు, క్రీడలు ఉత్సాహాన్ని ఇస్తాయని ఎస్ఐ హేమాద్రి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఆట మైదానంలో కానిస్టేబుల్ మహేష్ ఆధ్వర్యంలో బాల్‌బ్యాడ్మింటన్ కోర్టును ఎస్ఐ రిబ్బన్ కటచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడుదోవ పట్టకుండా క్రీడలపై మక్కువ చూపి మనస్సును ఆహ్లాదకరంగా పెట్టుకొంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతిరోజు వ్యాయామంతో పాటు ఆటలు ఆడడం, ఉత్సాహాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద పనులు గుర్తించండి

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 18 ప్రభాతవార్త

2023-24 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద పనులు గుర్తించాలని ఏపిడిఐనాడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గతంలో ఇచ్చిన మామిడి తోటల సంరక్షణ కోసం రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ నుంచి మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనులు ప్రారంభించాలన్నారు. అలాగే భువన జియో టాకింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏపివో పెంచలయ్య, జేఈ వెంకటపతి, శివానందరెడ్డి, కళావతి, విజయదుర్గ, దుర్గా ప్రసాద్, దినేష్, చంద్రశేఖర్, రెడ్డిబాష తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరుకు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఒక వరం

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో దాదాపు 8 కోట్ల రూపాయలకు పైగా భారీ వ్యయంతో చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి, ఇంజనీరింగ్ బృందం పరిశీలించారు. ఇటీవల రైల్వేకోడూరు పట్టణంలో ఎంతోమంది పేదలకు కరోనా వైద్యం అందని పక్షంలో తిరుపతి, చెన్నై తదితర ప్రాంతాలకు వెళుతున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నాబార్డు ద్వారా రైల్వేకోడూరు నియోజకవర్గంలో అత్యంత వైభవోపేతంగా మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. నిర్మాణంలో చక్కటి రూపురేఖలతో వైభవంగా నిర్మిస్తున్నామని అన్నారు. 2 నెలల్లో పూర్తి చేసి కొత్త సంవత్సరంలో ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఆరోగ్యం కాపాడడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రత్యేక విభాగంగా రైల్వేకోడూరుకు మంజూరు కావడం దానిని శక్తివంచన లేకుండా నిర్మాణంలో రాజీ లేకుండా అద్భుతంగా నిర్మించి నియోజకవర్గానికి చక్కటి రూపురేఖలతో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి యువజన నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి, ఎపిఎంఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎన్.క్రిష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎబి సురేంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాజగోపాల్‌రెడ్డి, ఎఇ శ్రీనివాసులు, క్వాలిటి కంట్రోల్ అధికారి శివకుమార్, వైసిపి నాయకులు తల్లెం రమణారెడ్డి, తల్లెం చంద్రమోహన్‌రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలను కాపాడుతాం

పెనగలూరు, నవంబరు 18 ప్రభాతవార్త

మండలంలో శాంతి భద్రతలకు ప్రత్యేక నిఘా ఉంచి తమ కర్తవ్యాన్ని నిజాయితిగా కాపాడుతానని ఎస్ఐ ఎస్జి హేమాద్రి అన్నారు. శుక్రవారం ఎస్ఐ తమ బాధ్యతలను చేపట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమవంతు బాధ్యతగా వ్యవహరిస్తామని అన్నారు. అలాగే మండల పరిషత్‌ను గురించి ఆరా తీశారు. నేరాలు తదితర వాటిపై చర్యలు తీసుకొంటామన్నారు. బాధితులకు అండగా ఉండి న్యాయం కాపాడుతామని విలేకరులతో అన్నారు.

చిన్నమండెం ఎస్సైగా రమేష్‌బాబు బాధ్యతలు

చిన్నమండెం.నవంబర్ 18 ప్రభాతవార్త

చిన్నమండెం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా రమేష్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రామాంజనేయులు మదనపల్లె వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్‌బాబును ఇక్కడికి బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వృద్ధుల కంటిచూపు కోసం ఆపన్నహస్తం

- ముక్కా ఫౌండేషన్

ఓబులవారిపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో వృద్ధులకు కంటి చూపు కానరాని వారికి ఆపన్న హస్తం అందిస్తున్న ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎందరికో కంటి చూపు అందిస్తున్న వారికి నియోజకవర్గంలోని ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, రైల్వేకోడూరు తదితర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో కంటి చూపు కానరాని వృద్ధులకు కంటి ఆపరేషన్లు చేసి వారికి అద్దాలను అందజేసి ఆపన్న హస్తం అందిస్తున్నందుకు వారిని ప్రశంసిస్తున్నారు. 20వ తేదీ చిట్వేలిలో మెగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త, వైసీపీ యువజన యూత్ నాయకులు ముక్కా సాయివికాష్‌రెడ్డి తెలిపారు. ఎంతో మంది పేదలకు బడి, గుడి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ముందు ముందు ఎంతో మందికి ఆదర్శంగా ఉండడంతో పాటు పేదలకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అన్ని విధాలా కంటి చూపు కానరాని వవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి ఆపరేషన్లకు అర్హులైన వారు ఆపరేషన్లు చేయించుకోవచ్చన్నారు.

జన విజ్ఞాన వేదిక మండల స్థాయి పరీక్ష విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలోని బుశెట్టి కళ్యాణ మండపంలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించ బడిన చెకుముకి మండలస్థాయి సైన్స్ 2022 సంబరాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీ ప్రేరణ కుమార్, ముని సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ శేఖర్ రాహుల్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరస్వతి పాల్గొ న్నారు. అడిషనల్ ఎస్పీ ప్రేరణ కుమార్ ప్రసంగిస్తూ మనందరికీ చదువు ముఖ్యమని అది మనలను ఉన్నత స్థాయిలో నిలబెడుతుంది అని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించే విధంగా కృషి చేయాలని పిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు.. కార్య క్రమంలో ప్రొద్దుటూరు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు మురళీ గుప్త, సభ్యులు సురేష్, మధుసూదన్, ఉషా రాణి, రాజేష్, డాక్టర్ చక్రధర్, మీన, హేమలత, ఉత్త మ్ రెడ్డి, శైలజ, అక్షత, శర్వాణి, మహిత, జ్యోతి ప్రకాష్, భాస్కర్ రెడ్డి, రాకేష్, విక్రాంత్, కృష్ణవేణి, చైతన్య, కల్యాణి, సునీత, ప్రేమ్, సుమ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిని పోటీతత్వం కలిగి ఉండాలి

చక్రాయపేట, నవంబరు 17, ప్రభాతవార్త :

ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్

విద్యార్థుల్లో పోటీతత్వం కలిగి ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చక్రాయపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజ్మతుల్లా పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. శ్రీసత్యసాయి ఆర్గనైజేషన్స్ ఎడ్యుకేషన్ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీసత్యసాయి స్టేట్‌లెవెల్ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా చక్రాయపేట జూనియర్ కళాశాలలో ఫస్టియర్ చదువుతున్న షాహినాకు మొదటి బహుమతి, సెకండియర్ చదువుతున్న నాగమనీషా రెండవ బహుమతి, ఫస్టియర్ దువుతున్న గాయత్రి మూడో బహుమతి సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల్లో పాల్గొని నైపుణ్యం పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆదిలక్ష్మి, ధనుంజయ, సురేష్, వెంకటేశ్వరి, గంగయ్య, సతీష్, బిఎస్ అంజాద్ అలీ, సుగుణ, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ గూండాలను అరెస్ట్ చేయాలి

రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త

పాతబస్టాండ్‌లో టిఆర్ఎస్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నేతలు

బిజెపి నిజామాబాద్ ఎంపి అరవింద్‌పై దాడి చేసిన టిఎఆర్ఎస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ దాడికి నిరసనగా శుక్రవారం రాజంపేటలో బిజెపి శ్రేణులు ఆందోళన చేశాయి. టిఆర్ఎస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశాయి. ఈ కార్యక్రమంలో అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శి సురేష్‌రాజు, పట్టుపోగుల సూర్యచంద్ర, సుభద్ర, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు ఆందోళనను విజయవంతం చేయండి

రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త

పెండింగ్ బకాయిల కోసం ఈనెల 22న కడప కలెక్టరేట్ వద్ద ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయులు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం యుటిఎఫ్ నేతలు స్థానిక ఎంఆర్సి వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు 1826 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులు కూడ ప్రజల్లో భాగమన్న విషయం ప్రభుత్వం మరచిపోయి బకాయిలు చెల్లించలేదని, అందుకే ఆందోళనబాట చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, రాజంపేట మండల అధ్యక్షుడు రమణయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి శివకుమార్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లె కస్తూర్బా పాఠశాల సంఘటనపై కఠినచర్యలు తీసుకోవాలి

టిఎన్ఎస్ఎఫ్ నేత శివకుమార్

రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పోలి శివకుమార్ తదితరులు

వీరబల్లె కస్తూర్బా పాఠశాలలో 2 రోజుల క్రితం ఫుడ్‌పాయిజన్ కావడంపై కఠినచర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కస్తూర్బా పాఠశాలలపై అజమాయిషి సరిగా లేదన్నారు. జిల్లా స్థాయి అధికారి లేకపోవడం దురదృష్టకరమన్నారు. పాఠశాలను పర్యవేక్షించే దిక్కు లేదన్నారు. దీనివల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ కొమ్మి మల్లికార్జున నాయుడు, రాయచోటి నియోజకవర్గ అధ్యక్షులు నీలం దేవేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

20న చిట్వేలిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

చిట్వేలి, నవంబరు 18 ప్రభాతవార్త

ముక్కా రూపానందరెడ్డి, అతని కుమారుడు సాయి వికాస్‌రెడ్డి.ఈనెల 20న ఆదివారం చిట్వేలి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు (మధురైశాఖ) తిరుపతి శ్రీ వేంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి, అన్నమయ్య జిల్లా అందత్వ నివారణశాఖ వారి సహకారంతో 'ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్' ద్వారా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏర్పాట్లను పరిశీలించినందుకు విచ్చేసిన ఫౌండేషన్ ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. రూపానందరెడ్డి, స్థానిక నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ కంటిచూపు ఇబ్బందులు ఉన్న ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆపరేషన్ అవసరమైన వారికి వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి తిరిగి చిట్వేలికి తీసుకురావడం జరుగుతుందని కంటి మందులు, అద్దాలు అవసరమైన వారికి తక్షణమే ఉచితంగా ఇవ్వబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, తల్లెం చంద్రమోహన్‌ఱెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ బాలు, సుబ్రమణ్యం, కంచర్ల సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

చిన్నమండెం.నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 55వ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంధాలయ అధికారి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయుడు రఘునాథరెడ్డి గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. చరిత్రను వివరించారు. అనంతరం పోటీలు జరిగాయి, విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించి ప్రతిభ పురస్కారాలు అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయంలో పుస్తక పఠనం చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు జయచంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానికులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి భాధ్యత : ఎస్సై

గాలివీడు.నవంబర్ 18 ప్రభాతవార్త

పరిసరాల శుభ్రత మనందరి భాధ్యత అని గాలివీడు ఎస్సై వెంకట శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బందితో కలసి పారిశుద్య కార్యక్రమం నిర్వహిం చారు. స్టేషన్ ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మన ఆరోగ్యం మనమే కాపాడుకున్న వాళ్లం అవు తాయన్నారు. ఈ కార్య

దర్గాలో భక్తి శ్రద్ధలతో దైవభక్తిని చాటిన మారుతి

పెద్దదిప్ప సముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త



సమాజంలో జీవించే మానవులకే కాదు నోరులేని జీవుల్లో కూడా దైవభక్తి ఉంటుందని చాటి చెప్పిన (కోతి)మారుతి తన దైవ భక్తితో అక్కడ చేరిన భక్తులకు ఆశ్చర్యానికి గురి చేసిన సంఘటన చోటుచేసుకుంది. బుడం షావలి బాబా దర్గా లో ఉన్న భక్తులకు నిదర్శనంగా చూపిన (కోతి)మారుతి ఘటన ఇది. బి.కొత్తకోట కు చెందిన ప్రియా ఫోటో స్టూడియో ఫోటోగ్రాఫర్ ఎస్ మొహమ్మద్ రఫీ కుమారుడు షేక్ ఆశిక్ భాష బీటెక్ స్టూడెంట్ శుక్రవారం కర్ణాటక రాష్ట్రం చింతామణిలోని పట్టణంలోగల బుడన్ షావలి బాబా దర్గాకు దర్శనం కోసం వెళ్ళాడు దర్గాలో భక్తులు దర్శనం చేసుకోవడానికి భక్తులు క్యూ కటారు. ఆ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్నట్టుండి దర్గాలో భక్తితో కూడిన జండాలు కట్టి ఉన్న స్తంభం వద్దకు హఠాత్తుగా కోతి వచ్చి తన చేతులు.తలను స్తంభానికి తాకించి ముక్కులను తీర్చుకున్నట్టుగా మౌనంతో ఐదు నిమిషాలు పాటు అభివాదం చేస్తూన్న అరుదైన దృశ్యాన్ని బీటెక్ చదువును పూర్తి చేసిన స్టూడెంట్ తన మొబైల్ తో ఫోటో క్లిక్ మనిపించాడు. అలానే కొంతసేపు ఉండి అంతలోనే తిరిగి వెళ్ళిపోయింది. ఈ వింత సంఘటన దర్గా లో ఉన్న భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారని ఇలాంటి అరుదైన సంఘటన దర్గాలో శుక్రవారం రోజున జరిగిందని బీటెక్ స్టూడెంట్ షేక్ ఆశిక్ భాష. ప్రభాతవార్త.తో వివరించాడు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

తంబళ్లపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో అక్కడక్కడ సైబర్ నేరాల ఆనవాళ్లు కనబడుతున్నాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శోభారాణి హెచ్చరించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో అపరచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎంపీడీవో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని సచివాలయ ఉద్యోగులు మహిళా పోలీసుల సమన్వయంతో అమాయక గ్రామీణ ప్రజలు ఇలాంటి సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా గ్రామస్థాయిలో అవగాహన కల్పించడానికి సహకరించాలన్నారు. కార్య క్రమంలో సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీతి కథల ద్వారా విద్యార్థుల్లో మనో వికాసం

తంబళ్లపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:

విద్యార్థులు గ్రంథాలయంలోని నీతి కథల పుస్తకాల ద్వారా చారిత్రాత్మక విజ్ఞానంతో పాటు మనోవికాసం పెంపొందగలని యూపీ పాఠశాల హెచ్ఎం మొగిలి ఈశ్వరయ్య ప్రబోధించారు. శుక్రవారం యూపీ స్కూల్లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థుల చేత నీతి కథల పుస్తకాలు, పురాణం పురుషుల కథలు చదివి వినించారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకతపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జిలానీ బాషా, గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతానికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మదనపల్లెలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :

ఆంధ్రా ఊటీగా పేరుపొందిన మదనపల్లెలో రోజు రోజుకు ఉష్ణోగ్రత తగ్గిపోయి చలి తీవ్రత పెరుగుతోంది. వాతావరణంలో ఏర్పడ్డ మార్పు వల్ల వారం రోజులుగా మదనపల్లెలో చలి తవ్రత ఎక్కువైంది. దీంతో స్వెటర్లు, ఉన్ని వస్తువులకు డిమాండ్ పెరుగుతోంది. ఉదయం సాయంత్ర వేళల్లో చలితో పిల్లలు, వృద్ధులు వణుకుతున్నారు. మదనపల్లెతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన హార్సి లీహిల్స్‌లో కూడా చలి తీవ్రత అధికమైంది. పట్టణ ప్రజలతో పాటు పర్యాటకులు చలితో వణుకుతున్నారు. తెల్లవారుజామున వాకర్స్ ఇబ్బం దులు పడుతున్నారు.

టమోటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త:

టమోటా ధరలు రోజు రోజుకు పతనం అవుతుండంతో లక్షలాధి రుపాయలు పెట్టుబడులు పెట్టి టమోటా పంటను సాగు చేసిన రైతన్నలను రాష్ట్ర ప్రభు త్వమే ఆదుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెటు అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ డిమాండ్ చేశారు. నీరుగట్టువారిపల్లెలోని ఉన్న టమోటా మార్కెట్ యార్డును శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లె డివిజన్‌లో ఎక్కువమంది రైతులు టమోటా పంటను సాగు చేస్తారన్నారు. ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్‌గా ప్రసిద్ధి చెందిన ఈ యార్డుకు చుట్టుప్రక్కల రైతులు టమోటాలను తీసుకొచ్చి విక్రయిస్తుంటారన్నారు. ఎకరా టమోటా పంట సాగు చేయడానికి రూ.2 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీంతో దినసరి కూలీలు పెరిగిపోయాయన్నారు. మొదటి రకం టమోటా బాక్స్ రూ.150నుంచి 250ల వరకు పలుకుతోందన్నా రు. రెండు, మూడవ రకాల కాయలు కేవలం రూ.50నుంచి 100లోపు పలుకుతున్నాయన్నారు. టమోటారైతులను ఆదుకొంటామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. ఇప్పటికైనా సిఎం రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకులో సహకార వారోత్సవాలు

సహకారశాఖ అసిస్టెంట్ రిజిష్టార్ ప్రవీణ్‌కుమార్

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త:

మదనపల్లె కోఆపరేటీవ్ టౌన్ బ్యాంకులో సహకార వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు సహకార శాఖ అసిస్టెంట్ రిజిష్టార్ ప్రవీణ్‌కుమార్‌చే సహకార పతాక ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో భాగంగా శుక్రవార ం మదనపల్లెలోని కో ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం పాడిపరిశ్రను అభివృద్ధి చేసే పాడిరైతుల సంక్షేమం కోసం కృషి చేస్తొం దన్నారు. టౌన్‌బ్యాంకు అభివృద్ధిబాటలో పయనిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తొందని తెలిపారు. కార్యక్రమంలో సిఈఓ పివి. ప్రసాద్, మేనేజర్లు సుధారాణి, రవిచంద్రారెడ్డి, రాధిక, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

104 అంబులెన్స్‌ను ప్రారంభించిన సర్పంచ్

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త:

మదనపల్లె రూరల్ మండలం కురవంకలో 104 అంబులెన్స్ సేవలను సర్పంచ్ పసుపులేటి చలపతిచే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా 104సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కుటుంబ వైద్య విదానంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రజలకు సుమారు 14రకాలైన వైద్యసేవలను అందించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వస్తున్నాయని వాటిపట్ల ప్రజలు అప్రమత్ తంగా మెలగాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం డ్రైడేగా పాటించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భవతి కాన్పులను ప్రభుత్వ వైద్యశాఖల్లోనే నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భారతి, 104 వైద్యాధికారిణి భారతి, జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, ఏఎన్ఎం శాంతమ్మ, వార్డుమెంబర్లు, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళ

మదనపల్లెక్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త:

పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ ఉద్యోగమేళాను కళాశాలలో మోండలైజ్ ఇంటర్నేషనల్ కంపెనీ వారు నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాకు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 200మంది నిరు ద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 25మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ శంకర్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్ ఆనందరెడ్డి, ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ అభినందించి, పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యా ర్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలుగుతీయడానికే చెకుముకి టాలెంట్‌టెస్టు

పట్టభద్రుల ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

మదనపల్లెక్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలుగుతీయడానికే జనవిఆజ్ఞన వేధిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. పట్టణంలోని జ్ఞానోదయ స్కూల్ మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాది చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏపిలోనే లక్షలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గవర్నమెంటు పాఠశాలలో వివేకానంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు మొదటిస్తానం, సిటిఎం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రెండవ స్తానంలో నిలిచారు. ప్రైవేటు స్కూల్స్‌లో మొదటిస్థానం విజయభారతి, ద్వితీయ స్థానంలో జ్ఞానోదయస్కూల్ విద్యార్థులు నిలిచారు. కార్యక్రమంలో జ్ఞానోదయ హైస్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్‌రావు, మాజీవైస్‌ఛైర్మెన్ భవాని ప్రసాద్, యూటిఎఫ్ నాయకులుపురం వెంకటరమణ, సుధాకర్, హేమలత పాల్గొన్నారు.

ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఝాన్సీలక్ష్మిబాయి జయంతి

మదనపల్లెక్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త:

పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఝాన్సీ లక్ష్మీబాయ్ జయంతి వేడుకలను ఏబివిపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి ఓ మహిళా చేసిన త్యాగాలను, యుద్ధతీరును విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధైర్యంగా ముందుకు సాగినపుడే జీవితం సుస్థిరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏబివిపి పట్టణ అధ్యక్షులు విజయేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిహితేష్‌కుమార్, జిల్లా కన్వీనర్ హర్ష వర్ధన్, కార్యకర్తలు గౌతం, చక్రపాణి, రెడ్డిసాయి, అరుణ్, కౌశిక్‌లు పాల్గొన్నారు.

నైపుణ్యతను వెలికితీసేందుకే టాలెంట్ టెస్టులు

కలికిరి, నవంబర్ 18 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్టులు నిర్వ హిస్తున్నట్లు జనవిజ్ఞాన వేధిక జిల్లా కార్యదర్శి వేణుగోపాలరెడ్డి అన్నారు. శుక్రవారం కలికిరి జడ్పిహైస్కూల్, చదివేవాండ్లపల్లె ప్రభుత్వ పాఠశాలల్లో జనవిజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించడం జరిగింది. ఈ టెస్టులో 5టీమ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతులు స్థానిక మహాత్మజ్యోతి రావుపూలే బిసి బాలికల పాఠశాల విద్యార్థినిలు ఎం.హరీష్, వేదశ్రీ, ఎం.తనూజాలు మొదటి బహు మతులు సాధించగా రెండవ బహుమతి జడ్పిహైస్కూల్ బాలికలు కలికిరి విద్యార్థినీలు వి.ప్రహర్షిత, ఎస్.నజియా, ఎస్.సబీహాలు సాధించారు. వీరికి హెచ్ఎం సంతప్ కుమార్, ఉపాధ్యాయులు ప్రకాష్, రెడ్డప్పనాయుడు, ఖాదర్ వల్లీ, స్వర్ణకుమారి, అరుదల్, ఎం.ఉషారాణి, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ముబారక్ పలువురు పాల్గొన్నారు.

లెప్రసి వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

కలికిరి, నవంబర్ 18 ప్రభాతవార్త:

మండలంలోని 14 గ్రామ పంచాయితీల్లో మేడికుర్తి వైద్యాధికారి చిన్న రెడ్డప్ప ఆదేశాల మేరకు వైద్యసిబ్బంది గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి లెప్రసి వ్యాధి గ్రస్తుల సర్వే ముమ్మరంగా నిర్వహిస్తు న్నారు. మర్రికుంటపల్లె పంచాయతీలో ఆశాకార్యకర్తల మంజులు, వాలెంటీర్లు 28కుటుంబాలు చొప్పున ఎంపిక చేసు కొని శుక్రవారం సర్వే నిర్వహించారు. పత్తేగడ పంచాయతీల్లో ఏఎన్ఎం పార్వతి, మునోళ్ళపల్లె పంచాయితీలో ఏఎన్ఎం జయంతి ఆద్వర్యంలో పంచాయతీల్లో సర్వే ముమ్మరంగా

మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, నవంబర్ 18 ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీలోని మాదిగపల్లె, తనుకు వారిపల్లె గ్రామాల్లో స్తానిక సర్పంచ్ ఎ.రెడ్డి రామ్, కార్యదర్శి తిమ్మారెడ్డి చొరవతో మంచి నీటి సమస్య పరిష్కారమైంది. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరుమోటారు పూర్తిగా మరమ్మత్తులకు గురికావడంతో ఆర్‌డ్యుఎస్ అధికారులు సహకారంతో జేజేఎం పట్టణంలో నిధు లతో నూతన మోటారు కొనుగోలు చేసి బోరు మోటారు అమర్చడంతో రెండుగ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వెల్లాలలో రాష్ట్రస్థాయి తాళభజన పోటీలు

రాజుపాళెం,నవంబరు18,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాలపుణ్యక్షేత్రంలో శ్రీసంజీవరాయస్వామి సన్నిదిలో డిశంబరు 5వతేదిన హనుమంత్ జయంతి పురష్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల భక్తులకు రాష్ట్రస్థాయి తాళభజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటి వారు తెలిపారు.పోటీలలో పాల్గొనదలచినవారు కమిటి నియమ నిబంధనల ప్రకారం భజన సభ్యులు,వారు పాడవలసిన పాటలు వంటి నియమాలను ప్రవేశ రుసుము చెల్లించు సమయంలో ఆలయ కమిటివారి ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. ఈపోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఇవబడును.

మురికుటి సూర్యనారాయణరెడ్డికి సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త

మురుకుటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ మురుకుటి సూర్యనారాయణ రెడ్డినిశుక్రవారం స్థానిక భూ శక్తి కళ్యాణమండపంలో జన విజ్ఞాన వేదిక ఘనంగా సన్మానించింది. డాక్టర్ మురుకుటి సూర్యనారాయణ రెడ్డి విద్యా ర్థులకు చేసిన సేవకు గాను ఈ సన్మానం భావించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యకు తాను బ్రతుకు ఉన్నంతవరకు, దేవుడు ఆశీర్వదించినంతవరకు సేవా కార్య క్రమాలు చేపడతామన్నారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

పెద్దదిప్ప సముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త

5 నుంచి 15 సంవత్సరాల లోపు గల విద్యార్థులు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి. మండల కేంద్రమైన పిటిఎంలోని స్థానిక ఉర్దూ హైస్కూల్ నందు 5 సంవత్సరాల పైబడిన 15 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థులకు శుక్రవారం బయోమెట్రిక్ తో అప్డేట్ చేసుకునే విధంగా క్యాంపును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ మహమ్మద్. జడ్పిటిసి శివన్న. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి ఆధార్ సేవలు అందిస్తున్న పరికరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ క్రమ శిక్షణతో పాటు తోటి విద్యార్థులతో కలిసి మెలిసి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిని చేరుకోవాలని అన్నారు. ఐదు నుంచి 15 సంవత్సరాల లోపు గల పాఠశాల విద్యార్థులు బయోమెట్రిక్ ఆధార్ అప్డేట్ నమోదు చేసుకొని ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని వారు చెప్పారు. కార్యక్రమంలో మడుమూరు సర్పంచ్ భాస్కర్ నాయుడు. సచివాలయ సిబ్బంది. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదాన ప్రచారకుడు కరీముల్లాకు ఘన సన్మానం

కడప ఏడురోడ్లు, నవంబరు 18, ప్రభాతవార్త:

యువత రక్తదానం చేయాలని మూడేళ్లుగా ప్రచారం చేస్తున్న కరీముల్లాను శుక్రవారం ఖలీల్ నర్సింగ్ హోంలో వైసీపీ నాయకులు డా.సుహైల్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరీముల్లా కరపత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా యువతను రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాలు కాపాడి నట్లు తెలుపుతూ ప్రచారం చేస్తూ ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధ హంతకుడు ఆప్తాబ్ పార్టీకుడు

కడప ఏడురోడ్లు, నవంబరు 18, ప్రభాతవార్త:



ఢిల్లీలో శ్రద్దా అనే యువతిని ప్రేమించి నమ్మించి 35 ముక్కలుగా నరికిన హంతకుడు ఆప్తాబ్ ముస్లిం కాదని పార్టీ మతస్థుడని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ వైస్‌ఛైర్మన్ పి.అక్రమ్ అన్నారు. బీజేపీ దాని అనుబంధ సంస్థలు ముస్లిం యువకునిగా చిత్రించి విష ప్రచారం చేసి ముస్లింలను టార్గెట్ చేయడం మంచిది కాదన్నారు. దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని వీరి ఆటలు సాగ వన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా కార్పొరేటర్ కమాల్ బాషా

కడప ఏడురోడ్లు, నవంబరు 18, ప్రభాతవార్త:



స్థానిక 39వ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయడమే ధ్యేయమని కార్పొరేటర్ కమాల్‌బాషా అంటున్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లా డుతూ తమ డివిజన్‌లో గతంలో నీటి ఎద్దడి ఉండేదని ప్రస్తుతం డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్ బాబులు మంచినీటి పైపులైను మంజూరు చేశారన్నారు. పనులు కూడా పూర్తి చేశామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం, మేయర్లు సహకారంతో మాసీమబాబు అండతో డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు.

మెజిస్ట్రేట్ ఉద్యోగోన్నతులు, బదిలీలు

కడప లీగల్, నవంబరు 18, ప్రభాతవార్త:

జిల్లా కోర్టులో మేజిస్ట్రేట్‌లుగా పని చేస్తున్న ముగ్గురు న్యాయమూర్తులకు ఉద్యోగోన్నతి కల్పించి సీనియర్ సివిల్ జడ్జీలుగా బదిలీ చేస్తూ శుక్రవారం రాష్ట్ర న్యాయాధికారులు ఉత్తరఉ్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కోర్టులలో జూనియర్ సివిల్ జడ్జీగా పని చేస్తున్న 25 మందికి సీనియర్ సివిల్ జడ్జీలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ, వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. ఇందులో భాగంగా కడప జిల్లా కోర్టులో పనిచేస్తున్న ముగ్గురిని కూడా బదిలీ చేశారు. మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ కోర్టులో పనిచేస్తున్న ప్రవీప్‌కుమార్‌కు సీనియర్ సివిల్ జడ్జీగా ఉద్యోగోన్నతి కల్పించి జిల్లా కోర్టులోనే అదనపు సీనియర్ సివిల్ జడ్జీగా నియమించారు. 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీగా పనిచేస్తున్న షేక్ పెద్ద ఖాసీంను సీనియర్ సివిల్ జడ్జీగా ఉద్యోగోన్నతి కల్పించి నూజివీడుకు బదిలీ చేశారు. జిల్లా కోర్టులో అదనపు సివిల్ జడ్జీగా పనిచేస్తున్న శ్రీమతి హేమలతను కడప ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీగా నియమించారు. ఈ మేరకు పదోన్నతులు, బదిలీలు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

సుదూర ప్రాంతాల పేదలకు న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, నవంబరు 18, ప్రభాతవార్త:

సుదూర ప్రాంతాల పేదలకు, న్యాయ సేవలు, గ్రామీణ కార్మికుల కోసం సంక్షేమ పథకాలు, వివాహ చట్టాలు, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమనే అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదూర ప్రాంతాల పేదలకు న్యాయ సేవలు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా, ఎన్జీవోల సహ కారంతో న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ఇంటింటి న్యాయప్రచారం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లు, లీగల్ సర్వీస్ అథారిటీ చట్టం మొదలు విషయాలు వివరించడం జరిగింది. టోల్‌ఫ్రీ నెంబర్లు 1098, 14567లను గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది చంద్ర కాంతమ్మ, పారా లీగల్ వాలంటరీ వసంతం, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హైమా వతి, హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ మేరీ ప్రియాంక ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి : డిఎల్‌డిఓ

కురబలకోట, నవంబర్ 18 ప్రభాతవార్త:

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మదనపల్లె డిఎల్‌డిఓ లక్ష్మీపతి చెప్పారు. శుక్రవారం అంగళ్ళులోని ఆర్‌బికే సెంటర్లలో గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసంద ర్భంగా డిఎల్‌డిఓ లక్ష్మీపతి మాట్లాడతూ ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలైన వైఎస్ఆర్ చేయూత, జగనన్న నేస్తం, విద్యాదీవెన, అమ్మఒడి, విద్యాకానుక, సదరన్ క్యాంపులు, పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక ఆధార్‌క్యాంపులు, అధార్ అప్‌డేట్‌లు తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అ సమావేశంలో ఈఓపిఆర్‌డి అబ్దుల్‌సుకూర్, గ్రామ సెక్రటరీ ఎంజిటి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

దంత వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

కురబలకోట, నవంబర్ 18 ప్రభాతవార్త:

విద్యార్థులు దంతవ్యాధుల పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు పి.యశ్వంత్ అన్నారు. శుక్రవారం జివిఐసిలో ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఇంజనీరింగ్ డిప్లమా, బిఈఎస్ విద్యార్థులు దంతపరీక్షలకు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డన్‌వ్యాలీ కళాశాల కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ రాజేంద్ర, కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థిని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

కమలాపురం నవంబర్ 18, ప్రభాతవార్త

కమలాపురం పట్టణంలోని గిడ్డంగి వీధిలో ఉన్న ఎంపీపీ ప్రభుత్వస్కూల్ గాయాలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారిని లహరిని ఇంతవరకు కమలాపురం మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ పరామర్శించకపోవడం సిగ్గుచేటని, వెంటనే ఎంఈఓను సస్పెండ్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాతయ్య మాదిగ, కే ఎన్ రాజు, రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి శంకర్ రెడ్డి, పి.డి. ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బ రాయుడు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయవర్ధన్, ఆర్ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శం

సచివాలయాన్ని తనిఖీ చేసిన అన్నమయ్య జిల్లా డిపిఓ నాగరాజు

రామాపురం.నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని సూర్యనారాయణపురం గ్రామ సచివాలయాన్ని గురువారం అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న భూ రక్షిత, భూ హక్కు పథకాల సర్వే రికార్డులను త్వరగా తయారు చేయాలని ఆయన అన్నారు. అలాగే మండల వ్యాప్తంగా 8941 కుటుంబాలకు గాను ఇంటి పన్ను 1066415 రూపాయలు రావాల్సి ఉండగా 3లక్షల 40 వేల 345 రూపాయలు వసూలు అయిందన్నారు. మిగిలిన డబ్బులు త్వరగా వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుత సీజన్‌లో గ్రామాలలో పరిశుభ్రత ఉండే విధంగా చూడాలని వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్య చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి ఉషారాణి, పంచాయతీ సెక్రటరీ నాగమణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా డెంగ్యూ ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 18 ప్రభాతవార్త

మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లెలోని పాత మసీదు బస్టాండు ప్రాంతాలలో పర్యటించి తొట్లల్తో నిల్వ ఉన్న నీరు తీయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అలాగే దోమలు వలన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి జ్వరాలు ప్రభలుతాయని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో అడేట్‌స్పేయింగ్ చేయించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు ప్రతిరోజు గ్రామాలలో పర్యటించి జ్వర పీడితలు గుర్తించి వారికి సరైన ముందు అందజేయాలన్నారు.కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఎంపిహెచఖ్ఈవో దేవదానం, ఎఎన్ఎంలు జవారా, లక్ష్మీ, మబ్జాన్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో 1కోటి 80 లక్షలకు ప్రతిపాదనలు

చిన్నమండెం.నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని చిన్నరుసుపల్లె గ్రామంలో 2023-24 సంవత్సరంలో చేపట్టు ఉపాధిహామీ పనులకు శుక్రవారం ఏపివో హరిప్రసాద్ ఆధ్వర్యంలో కోటి 80 లక్షలకు ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సచివాలయంలో గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో గ్రామానికి అవసరమయిన పనులను ప్రజల ప్రతిపాదనల మేరకు ప్రణాళిక రూపొందించారు. ఈ పనులను పై అధికారుల ఆమోదం అనంతరం 23, 24 సంవత్సరాలలో నిర్వహించడం జరుగుతోందని ఏపివో తెలిపారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రణాళిక పై గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా లక్షదీపోత్సవం

బి.కొత్తకోట నవంబర్ 18 ప్రభాతవార్త :

కార్తీకమాసం లక్ష ధీపోత్సవం కార్యక్రమాన్ని శ్రీ మహావిష్ణుసేన ఆధ్వర్యంలో అత్యంతవైభవంగా నిర్వహించారు. స్థానిక పిటియం రోడ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో లక్ష ధీపోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. పట్టణానికి చెందిన వేలాది మంది మహిళలు ఈ దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొని లక్ష దీపాలను వెలిగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ విరిజానంద స్వామిజి ప్రసంగిస్తూ కార్తీక మాస విశిష్టతను, లక్ష ధీపోత్సవం విశిష్టతను వివరించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందాలని అందరూ శుభ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణోత్సవం, లక్ష ధీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.లక్ష ధీపోత్సవం కార్యక్రమం భక్తులకు కనువిందు చేసింది. కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బి.కొత్తకోట విష్ణుసేనాప్రతినిధులు బిజెపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు సాయి లోకేష్, పాల్గొన్నారు.

పురుగు మందుల దుకాణాలు తనిఖీ

దువ్వూరు, నవంబరు 18, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి శుక్రవారం పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేశారు. పురుగు మందులకు సంబంధించి తప్పనిసరిగా ద్రువీకరణ పత్రాలుండాలన్నారు. లైసెన్సులో చూపిన మందులు మాత్రమే విక్రయించాలని ఇతర మందులు విక్రయించరాదన్నారు. రైతులకు మందులు అమ్మే సమయంలో రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని అలాగే వాడే విధానం గురించి రైతులకు తెలపాలన్నారు. దుకాణదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. బయోమందులు విక్రయించరాదన్నారు. దుకాణంలో నుంచి పలు రకాల పురుగు మందులను నాణ్యతా పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి సొంత జిల్లాలో సమస్యలు తిష్ట

జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్

రైల్వేకోడూరు, నవంబరు 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోనే పుట్టెడు సమస్యలు ఉన్నాయని జనసేన సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఒక లాడ్జిలో జనసేన రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు అభివృద్ధి ఎరుగడని, పుట్టెడు సమస్యలు రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్నాయని, తమ నాయకుడు పవన్‌కళ్యాణ్‌ను పనిగట్టుకొని విమర్శించడంలో ఈయన ఉంటాడే తప్ప అభివృద్ధి ఎరుగడని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. కేవలం ముఖ్యమంత్రి చౌకబారు ప్రకటనలతో తమ నాయకుడిని హేళనగా మాట్లాడడం, అనంతరం ముఖ్యమంత్రి వద్ద మెప్పు పొందడం ఈయనకు అలవాటైపోయిందన్నారు. సొంత గ్రామంలో సర్పంచ్‌ని గెలిపించు కోలేని చౌకబారు రాజకీయ నాయకుడని ఆయన అన్నారు. ముఖ్యంగా ఇటీవల తమ కార్యకర్తలు కోడూరు నుండి చిట్వేలి వరకు పాదయాత్ర చేపట్టి డబల్ రోడ్డు కోసం శ్రమించారని అన్నారు. తమ కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రజాసేవకు కంకణబద్ధులై ఉన్నారని, అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి హరిప్రసాద్, దినకర్, నాగేంద్ర, మైసూరువారిపల్లె సర్పంచ్ ముద్దపోలు సభాపతి, వెంకటసుబ్బయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకే తిరుమల పాదయాత్ర

అన్నమయ్య కాలిబాటకు మోక్షం వస్తుందని నమ్మకం ఉంది

జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త

ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకే ప్రతియేటా కలియుగదైవం తిరుమల వెంకన్న సన్నిధికి అన్నమయ్య నడిచిన కాలిబాటలో పాదయాత్ర చేస్తున్నట్లు జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిరుమలకు 20వ సారి పాదయాత్రను ఆయన చేపట్టారు. ఉదయం నారంరాజుపల్లెలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి కళ్యాణాన్ని నిర్వహించారు. లోక కళ్యాణం కోసమే కళ్యాణం చేసి తిరుమల బయలుదేరడం ఆనవాయితిగా పెట్టుకొన్నారు. శ్రీవారి కళ్యాణోత్సవానికి ఆకేపాడు తదితర గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. కళ్యాణం అనంతరం భక్తులతో కలిసి అమర్‌నాథ్‌రెడ్డి దంపతులు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. గ్రామ గ్రామాన ఆకేపాటి పాదయాత్రకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. రహదారి వెంట ప్రతి గ్రామం వద్ద బ్రహ్మరథం పట్టారు. సాయంత్రం రాజంపేటకు చేరుకున్నారు. పాదయాత్ర వెంట సప్త అస్వాలతో కూడిన రథం వెంటరాగా చెక్కభజన బృందంతో పాటు గోవిందనామస్మరణ చేస్తూ పాదయాత్ర సాగింది. అమ్మవారిశాలలో ఆర్యవైశ్యులు అమర్‌నాథ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆలయంలో పూజల అనంతరం అమర్‌నాథ్‌రెడ్డి అశోక్ గార్డెన్స్‌లో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర ఎంతో పుణ్యప్రథమన్నారు. ప్రధానంగా అన్నమయ్య తన జన్మస్థలి తాళ్లపాక నుంచి శతాబ్దాల క్రితమే వెంకన్న సన్నిధికి పాదయాత్ర చేశారన్నారు. అదే స్ఫూర్తితో శ్రీవారి భక్తునిగా తాను పాదయాత్ర చేస్తున్నానన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడే అన్నమయ్య కాలిబాటను అభివృద్ధి చేసేందుకు తొలి అడుగు పడిందన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్ హయాంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నమయ్య కాలిబాటను అభివృద్ధి చేసేందుకు పాలకమండలి ఆమోదం కూడ లభించిందన్నారు. అటవీ అనుమతులు వస్తాయన్న ప్రగాఢ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. పాదయాత్రలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు గాలివీడి మదన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, మిరియాల సురేఖ, దాసరి పెంచలయ్య, సౌమ్యనాథస్వామి ఆలయ ఛైర్మన్ సౌమిత్రి, పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

రాయచోటి సమస్యలపై అచ్చెన్నాయుడుతో చర్చించిన రాముడు

రాయచోటి.నవంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడును శుక్రవారం సాయంత్రం రాయచోటి సమస్యలపై మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి చర్చించారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలసి రాయచోటి రాజకీయాలు, ప్రజల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఆగడాలు, అవినీతి అక్రమాలు ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అచ్చెంనాయుడు దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని భయపడాల్సిన పని లేదని మీరు కూడా ప్రజలలోకి వెళ్లి వైసిపి ప్రభుత్వం తీరు ధరల పెరుగుదల తదితర అంశాలను వివరించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని రాంప్రసాద్‌రెడ్డిని కోరారు.

చెకుముకి పోటీలలో జిల్లాస్థాయికి ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు

వేంపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త :

జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్ష పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య విద్యార్థులు మొదటి, రెండవ బహుమతులు సాధించారు. జి.సత్యాన్విత్‌రెడ్డి, మహేష్, పద్మేష్ విద్యార్థుల బృందం మొదటిస్థానం, సుదీప్, చెన్నకేశవరెడ్డి, సంతోష్‌కుమార్‌రెడ్డిల బృందం రెండవ స్థానంలో నిలిచారు. తమ పాఠశాల విద్యార్థులు మండలస్థాయి నుండి జిల్లాస్థాయికి ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

బద్వేలు అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త :

టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కోసం ఫుడ్‌గ్రెయిన్స్ దాతల సహకారంతో అందజేయడం జరిగింది. వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వలన టీబి జబ్బు రావడం జరుగుతుందని, వ్యాధి నిరోధక శక్తి తగ్గకుండా ఉండేందుకు 15మంది పేద టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేయడం జరిగిందని క్షయవ్యాధి పర్యవేక్షకులు నరసింహ ప్రసాద్ అన్నారు. ప్రధానమంత్రి టీబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిలో దాతలు మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్‌రెడ్డి, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్‌బాబు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కె.మురళీకృష్ణ, సివిల్ ఇంజనీర్ ఖాజా రహమతుల్లా, 1వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, 35వ వార్డు ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణ, హాస్పిటల్ హెడ్ నర్స్ సోనియా సుజయంతి, స్టాఫ్‌నర్స్ బేబి థెరిస సహకారంతో 6 నెలల పాటు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన వారిని సూపరింటెండెంట్ డా॥ రాంప్రసాద్ అభినందించారు. అనంతరం సూపరింటెండెంట్ డా॥ రాంప్రసాద్, క్షయవ్యాధి పర్యవేక్షకులు నరసింహ ప్రసాద్‌లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ఉన్న నిరుపేద క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి దాతల సహకారంతో పౌష్టికాహారానికి సంబంధించిన సామాగ్రిని అందజేయడం సంతోషకరం అన్నారు. బద్వేలు టీబి యూనిట్ నందు ఐదుగురు 18 లక్ష రూపాయలు ఖర్చుతో కూడిన చికిత్స పొందుతున్నారని, వారికి సరైనటువంటి సూచనలు, సలహాలు ఇస్తూ వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి సాధారణ స్థితికి వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి సమన్వయకర్త డా॥ నాగేంద్ర కుమార్, సూపర్‌వైజర్లు బ్రహ్మారెడ్డి, భారతమ్మ, లక్ష్మీదేవితో పాటు జొన్నలగడ్డ సుధాకర్ మరియు పలువురు దాతలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

- మంగంపేట గ్రామస్థుల మొర

ఓబులవారిపల్లె, నవంబరు 18, ప్రభాతవార్త:

మా గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి మా ప్రాణాలు కాపాడి పుణ్యం కట్టుకోవాలని అధికారులను మంగంపేట గ్రామస్థులు కోరారు. శుక్రవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయం సభాభవనంలో ఆర్డీవో కోదండరామిరెడ్డితో నాయకులు సమావేశమై వారి సమస్యలను అధికారులకు తెలిపారు. అన్ని విధాలా ఉపాధి, ఉద్యోగ ప్రాణాలను సైతం కోల్పోతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చెల్లించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చర్చలు, సమావేశాలతో కాలయాపన చేస్తున్నారని వారు అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎండీసీ సంస్థ యాజమాన్యం చొరవ చూపి మంగంపేట, కాపుప ల్లె, హరిజన వాడ, అరుంధతీవాడ, అగ్రహారం గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పుణ్యం కట్టుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు.

క్రమశిక్షణ అంకితభావంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

-డా.సయ్యద్ హైదర్ అలీ

రాయచోటి.నవంబర్ 18 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని రాయచోటి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సయ్యద్ హైదర్‌అలీ అన్నారు. రాయచోటి పట్టణం శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల శుక్రవారం ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సయ్యద్ హైదర్‌అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోకెల్లా భారతదేశంలో యువత అధికమని యువకులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. దురలవాట్లకు లోనుకాకుండా క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకుని ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు మానేజ్‌మెంట్ రంగంలో అత్యధిక వేతనంతో కూడిన ఉద్యోగఅవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కళాశాలలో విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ అవకాశాల కోసం అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నామని అకడమిక్ అంశాలతో పాటు సెమినార్, వేబినార్, కమ్యునికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని వివరించారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచి ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేయాలని ఆయన సూచించారు. మేనేజ్‌మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ రెండు సంవత్సరంల ఎంబిఏ విభాగంలో విద్యార్థులకు అకాడమిక్ అంశాలపై అవగాహన కల్పిస్తూ వివిధ స్పెషలైజేషన్ వాటి ప్రాముఖ్యతను మరియు ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలజి, వివిధ విభాగాధిపతులు, అద్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని బ్యాంకు మేనేజర్ మృతి

కాశినాయన, నవంబరు 18 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అమగంపల్లి టిబి ఆసుపత్రి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని బ్యాంకు మేనేజర్ జాన్ విక్టర్ (50) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మృతుడు కాశినాయన మండలంలోని ఇటుగుళ్లపాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తూ అమగంపల్లి గ్రామంలో నివాసం ఉంటూ రోజు మాదిరే శుక్రవారం ఉద యం సుమారు 6గంటల సమయంలో రోడ్డు ప్రక్కన వాకింగ్ చేస్తూ ఉండగా అమగంపల్లి దగ్గరలోని టిబి ఆసుపత్రి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు కలసపాడు ఎస్ఐ నాగమురళీ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీదండుమారెమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

టి.సుండుపల్లె.నవంబర్ 18 ప్రభాతవార్త

సుండుపల్లెలో మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపలెల పంచాయతీ జరికింద్ర హరిజన వాడలో శ్రీదండుమారమ్మ ఆలయ నిర్మాణానికి రాజంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, శుక్రవారం ఉదయం శుభ ముహూర్తంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి లక్ష యాభై వేల రూపాయలు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యగా పెదినేని కాలువ నుంచి జరిగింది. హరిజనవాడ వచ్చేందుకు వీలుగా బ్రిడ్జిని ఏర్పాటు చేసే విధంగా అధికారులతో మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ డైరెక్టర్ అజంతా రాణి, గ్రామస్థులు పాల్గన్నారు.

శ్రీభద్రకాళీ సమేత వీరభద్రాలయంలో రాహుకాల పూజలు

రాయచోటి టౌన్.నవంబర్ 18 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ వీరభద్రకాళీ సమేత వీరభద్రాలయంలో శుక్రవారం ఘనంగా రాహుకాల పూజలును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ పోలంరెడ్డి, విజయ ఆలయ కార్యనిర్వహనాధికారి డి.వి.రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కృష్ణయ్య స్వాములు వేద మత్రోచ్చరణల మద్య శ్రీ భద్రాకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీభద్రకాళీ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాహోకాల పూజలు విశిష్టత గురించి భక్తులకు తెలియజేసి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

బసిరెడ్డి చెంచిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 18ప్రభాతవార్త:

మాజీ మంత్రి వీరారెడ్డి హయాంలో వెంట నడిచి ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయసహకారాలు అందించిన బసిరెడ్డి చెంచిరెడ్డి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఆయన ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ శుక్రవారం పరామర్శించారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని ఆమె అన్నారు.

వైసిపిపాలనలో ప్రజాస్వామ్యం ఉందా

-రాష్ట్ర టీడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష

రాయచోటి.నవంబర్ 18 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతోందని రాష్ట్రటీడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష ఆరోపించారు. రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డికి బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ప్రజలలో మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రజలు తెలుగుదేశం పాలన పట్ల ఆకర్శితులవుతున్నారని వైసిపి ప్రభుత్వం పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. రమేష్‌కుమార్‌రెడ్డి పై అక్రమకేసులు పెట్టి ఇబ్బందులు పాలు చేసి ప్రజా బలం తగ్గించాలని ఆలోచించడం అవివేకమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమం కుంటుపడిందని అబద్దాలు పరిపాలన సాగుతోందన్నారు. ఒకే కుటుంబంలో అన్నదమ్ములలో గొడవలు పెట్టి ఆస్తులు కాజేస్తున్నారని డికేటి భూములు స్వాదీనం చేసుకుంటున్నా అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే చూస్తూ ఉండిపోవడం మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి హుస్సేన్, గాలివీడు మరియు రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సత్యారెడ్డి, మాధవరం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ-ఇంజనీరింగ్ యువర్ సెల్ఫ్ అనే అంశంపై సెమినార్

కడప,నవంబర్ 18 ప్రభాతవార్త :

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్లేస్మెంట్ సెల్ విభాగం వారి ఆధ్వర్యంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రీ -ఇంజనీరింగ్ యువర్ సెల్ఫ్ అనే అంశంపై ప్రముఖ సంస్థ కౌటిల్య ఇన్స్టిట్యూట్ (తిరుపతి) వారు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా హాజరైన కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సాంకేతిక, పోటీ సమాజంలో ప్రభుత్వ ,కార్పోరేట్ రంగాలలో ఉద్యోగ సాధనకు ముఖ్యంగా కావలసిన ఆయుధాలు తార్కిక ఆలోచనతో కూడిన పరిజ్ఞానం కార్పొరేట్ రంగంలో ఒడిదుడుకులు తట్టుకొని ఎదగాలంటే కళా నైపుణ్యం ఎంతో ముఖ్యమైన అంశమని వాక్యానించారు.మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని అనుకున్న లక్ష్యం చేరాలంటే పటిష్ట ప్రణాళిక క్రమశిక్షణతో అలవర్చుకోవాలన్నారు.అనంతరం ఉన్నత విద్యారంగంలో ప్రవేశం పొందుటకు క్యాట్, జిఆర్ఈ ,ఎల్‌టిఎస్, వంటి ప్రెస్టీజియస్ కాంపిటీటివ్ పోటీ పరీక్షలపై మంచి అవగాహనతో విద్యార్థులు అడిగిన సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి, కంపెన